

# మక్కువ

కరుటూరి పానకాల

"క్రావలసింది ఇస్తావా ?"
"ముందు మీరు అడగండి !"
"నువ్వు కావాలి !"
"అబ్బ ! ఆశ !"

"నిజం జయా ! నాకు నువ్వు కావాలి ఇంక నన్ను ఏడిపించకు - నీ ఉద్దేశ్యం చెప్పెయ్యి ఇవాళ."

"అహహా ! ఇంకా నే చెప్పాలా ?"
"చెప్పాలి !"
"చెప్పకుండా తెలుసుకో లేరా ?"

"ఆశ పట్టం తప్ప - అంతకు మించి నాకేం తెలియదు. తెలిసినవాణ్ణయితే ఇంత కాలం నీచే కవ్వింపబడను. . చెప్పు జయ."

"ఎంత కాలంగా తహ తహ లాడి పోతున్నా నంటున్నారు కదా. పాపం ! ఇవాళికైనా తెగించారు. సంతోషం ! ఇంక నేనేం చెప్పను."

నేనే తెలుసుకుని మసలుకోనా ?...."

"ఎలాగైనా సరే !... నాకేం అభ్యంతరం లేదు .. వస్తా !...."

మల్లెపూవు సిగ్గు పడేట్టుగా - మందహాసం చేస్తూ - తుర్రుమని పిట్టలా ఎగిరిపోయింది- జయ !

వసంతపు తొలి వెలుగులలో - ఆకులు కనిపించనంతగా మామిడి చెట్లు పూత పిందెలతో నిండి నిండుగా - చిరుగాలికి ఊగుతున్నాయి !

శంకర్ మనసు నిండుగా ఆనందం - ఆవరించి ఉక్కిరి బిక్కిరయ్యాడు !".... జయ మాటకోసం ఎన్నాళ్ళ నుంచో ఎదురు చూట్టం ?".... తన కలలు పూర్తిగా పండినట్టు సంబర పడిపోయాడు శంకర్ !

పచ్చని పైరుల మధ్య - గట్టు మీంచి - చేతితో కెరేజి పట్టుకుని-జింకలా గెంతుతూ ముందుకు సాగిపోయింది. జయ !

మెరిసే విశాలనేత్రాంతో చూస్తూ వుండిపోయాడు శంకర్. అప్పటి ప్రకృతి మాత సౌందర్యం - శంకర్ మనసున భావన- ఊహించదగ్గదే .... వర్ణించటం మన తరం కాదు !

జయ చురుకైన పిల్ల. కూలికి వెళ్ళవలసిన అవసరం లేదు. కాని, అందరితోటీ సరదాగా మసలుతూ కాలం గడపొచ్చని కూలికి వస్తుంది. ఎంత చురుకైందో చూపరులను కూడా అంతగా ఆకట్టుకునే శక్తి జయలో వుంది. పెళ్ళయి ఎంతో కాలం కాలేదు.

కోలముఖం, గుండ్రని పెదవులపై నిత్య చిరుదరహాసం, వినీల, సునిశాల నయనాలు, సంపంగి నాశిక, వదనంలో వెలుగు - ఒకటి కాదు, అన్నీ కలిసి అందాన్ని చేకూర్చి పెట్టాయి. తన అందాన్ని చూసుకుని అపారంగా గర్వపడుతుంది. రైతుబిడ్డలను ఎక్కువగా కవ్విస్తుంది. ఎవ్వరికీ అందదు. మురిపిస్తుంది తప్ప ఎవరినీ మైమరపించదు జయ !

శంకర్ కూడా మనిషే ; శంకర్ పొలాల్లోకే ఎక్కువగా వస్తుంది జయ - శంకర్ని ఆకర్షించుకుంది జయ - శంకర్కు దొరవ తక్కువ. జయ ఆశలు శంకర్లో రేకెత్తించింది. శంకర్ చలించాడు. శంకర్ను పైకి పిచ్చివాడిలా ఆడిస్తుంది కాని, మనసులో అభిమానిస్తుంది. అందుకే ఎంతో కాలంగా ఊరించి, ఇప్పటికి మాటిచ్చింది జయ.

ఇచ్చినమాట తప్పలేదు జయ - తప్పకుండా పాటించుకుంటూ వస్తుంది- పూర్తిగా

(మిగతా 13 వ పేజీలో)

## నిట్టూర్పు

ఇది పైశాచిక నృత్యానికి ప్రబల నిదర్శనం
ఇది నగ్నసత్యానికి ధర్మదర్శనం
దారిద్ర్యం దేశ దౌర్భాగ్యానికి తార్కాణం
దీన్నిగురించి చెప్పటానికి ఇంతకంటే అక్కరలేదు వ్యాఖ్యానం
స్వరాజ్యానికి చెల్లించాం ఎంతో మూల్యం
మాకు మిగిలింది కండలు కరిగిన శల్యం
మేము కాదు సోమరులం
అయితే కావచ్చు పామరులం
మా పామరత్వానికి అంటగట్టకండి అమరత్వం
అలా చేసిననాడు మన మధ్య మిగిలేది శత్రుత్వం
మాలో రగిలే రక్తజ్వాలలు
చల్లార్పలేవు హిమాలయపు శీతగాలులు
మా నిట్టూర్పులకు హిమాలయం ప్రారంభించింది కరగటం
గుర్తుంచుకోండి ఈ హిమపాతం ఈ జగతికే అశనిపాతం.

—ఈదర లక్ష్మీనారాయణ

# మక్కువ

(4 వ పేజీ తరువాయి)

శంకర్‌ను, అవకాశం దొరికినప్పుడల్లా వళ్ళప్పగించేస్తుంది. జయ కౌగిలిలో తన కలలన్నీ పండించుకుంటున్నాడు శంకర్ !

కాలచక్రం తన ప్రయాణాన్ని ఎందుకు ఆపుతుంది? ఆపదు !....ఆగకుండా ముందుకు దొర్లిపోతూనే ఉంటుంది. అందులో ఆశ్చర్య పడవలసిన అవకాశంలేదు - అది ప్రకృతి శక్తుల ప్రభావం !

జయ, శంకరుల జీవనగమనంలో కొన్ని వసంతాలు భారంగా కాకుండా తేలిగ్గానే గడిచిపోయాయి.

వయసులో పెద్దగా ఎదగకపోయినా ఇద్దరు మగపిల్లలకు, ఒక ఆడపిల్లకూ - మొత్తం ముగ్గురి బిడ్డలకు తల్లి అయింది జయ !

ఏ అందాన్ని చూసుకుని తను మురిసిపోయిందో, ఏ వంపుసొంపుల బిగిలో కుర్రకారు మతులు చెడగొట్టి పిచ్చివాళ్ళను చేసిందో, తనలో తను ఏం చూసుకుని గర్వపడిందో.... ఆ అందం- ఆ వంపుసొంపులు- ఆ గర్వం...ఇప్పుడు మచ్చుకయినా ఆమెలో కనిపించటం లేదు - జయ !

కాలవరవడి శంకర్‌లో చాలా మార్పు తెచ్చిపెట్టింది. శంకర్ గుణవతిని పెళ్ళి చేసుకున్నాడు. శంకర్ భార్య కాపరానికి కూడా వచ్చేసింది. సుఖంగా, అనిర్వచనీయమైన మధురానుభూతులతో సంసార నౌక ముందుకు సాగిపోతుంది .... శంకర్‌లోని అందం చెక్కు చెదరలేదు.

శంకర్‌ని ఇదివరకటిలా అభిమానించటమే కాక హృదయపూర్వకంగా ఆరాధించింది. జయ ! జయ అంటే శంకర్‌లోని ప్రేమ - క్రమంగా తగ్గిపోతూ వస్తుంది ! ఆరాధనాన్ని తనలో నిండుగా నింపుకుని - ఆతృతగా జయ కోసం - నిరీక్షించటంలేదు శంకర్ !

శంకర్‌లోని మార్పును గుర్తించినా, - ఆ మార్పు ఎందుకు వచ్చిందో? గమనించలేకపోయింది !- జయ పీలు చిక్కిపోయిన - విశాల నయనాలతో 'రమ్మన్నట్టు' సైగచేసి

కాలేజీతో బాటు, ఆ పడుచునూ విడిచివచ్చే యత్నం, తప్పిందిగాదు. ఇక, 'ఆ పీడోక్కలు సమయంలో.... మాట ఇస్తూ - తన ఫోటో వున్న బంగారు గొలుసును జ్ఞాపకార్థంగా మెళ్ళో వేశాడు. ఆ ఒక్కొక్క క్షణం స్ఫురణకు వస్తోంటే, మేజిస్ట్రేట్ మిశ్రా కంపించిపోయాడు. మరొక్కసారి చూదామని, ఆ లాకెట్ ఎత్తి ఒక్కసారి కళ్ళ దగ్గరకు తీసుకున్నాడో, లేదో చటుక్కున గొలుసుజారి పడిపోయింది !

అంతా చకితంగా చూశారు.

"ముద్దాయి నిర్దోషి" అంటూ మేజిస్ట్రేట్ మిశ్రా తీర్పు చెప్పేసి, గబగబా వెళ్ళిపోయాడు !

★

మిగిలిన కూలిజనం కళ్ళు కప్పి - చల్లగా జారిపోయేది జయ ! శంకర్ వెళ్ళేవాడు కాదు ! అశ్రుజల పూరిత నయనాలను - పైట చెంగుతో వత్తుకుని - దిగాలుగా తిరిగి వచ్చేసేది బాధను దిగమ్రింగేది జయ !

చాటుకు వెళ్ళిన జయలో ఉద్రేకం అంతగా కలిగేదికాదు. ఉద్రేక ప్రేరణ తనలో లేకకాదు. శంకర్‌ను మనసు నిండుగా నిలుపుకుని ఆరాధించేది. ఆ ఆరాధనే శంకర్ కోసం ఎదురుచూసేది. జయ !... అటువంటి స్థితిలో అప్పటి కోరిక ముఖ్యం కాదు - ఆరాధనా, అనురాగమే చెప్పుకోదగ్గవి !

ఒకసారి శంకర్‌ను నిలదీసి మరీ అడిగింది. జయ. "నేనంటే మీకు ఇష్టం లేదు !...." - స్వరం వెలితిగా వెలికి వచ్చింది.

"ఊఁ !..." అని - ఊరుకున్నాడు - శంకర్.

రెప్పలకు - దుఃఖం పొంగి - అశ్రుజలం చిమ్మింది.... దిగులు, ఆరాధనా మిశ్రిత స్వరంలో - తిరిగి అంది-జయ. "మాట్లాడరే !....రోజూ నన్ను ఏడిపించక - మీ మనసులోది సూటిగా చెప్పండి ! ...."

హృదయ విదారక దృశ్యం చూసినట్టు - ఫీలయాడు శంకర్. చెపితే నువ్వు తట్టుకోలేవు !...."

"ఫరవాలేదు ! ... ఇలా కుళ్ళిపోవటాని కన్నా అదే నయం ... చెప్పండి ! ..." - జయ నిలువునా కంపించి పోతుందని - అడక్కుండానే జీరపడిన కంఠం స్పష్టంగా తెలియజేస్తుంది !


శంకర్ క్షణకాలం - తటపటాయించాడు "....".

కళ కోల్పోయిన వదనంతో - దీనత్వం చోటు చేసుకుని జీవించే నయనాలతో - బాధగా కదిలే అధరాలతో - సన్నగా వణికే శరీరముతో శంకర్ మాట కోసం ఆతృతగా ఎదురు చూస్తుంది - జయ !

"చూడు జయా !...."-శంకర్ స్వరంతో - విషాదం బైట పడుతూనే ఉంది-" నువ్వు విరబూసిన పారిజాతంలా ఉన్నప్పుడు - నిన్ను నువ్వు చూసుకుని గర్వపడి - నన్ను నిర్లక్ష్యంగా చూసి కవ్వించావ్ !.... నువ్వు ఎండి వాలి, రాలటానికి సిద్ధంగా ఉన్న ఇప్పుడు - నన్ను ఆరాధిస్తున్నావ్ ... కాని జయా ! - నీలో ఒకప్పటి కవ్వింపే నన్ను చూసి వెక్కిరిస్తుంది - ఇప్పటి నీ ఆరాధన గుర్తించినా ప్రేమించ లేక పోతున్నాను....! మీ ఆడవాళ్ళు ఒక విషయం తెలుసుకోవాలి - అందం ఉన్నప్పుడు మగవాళ్ళని నిర్లక్ష్య భావంతో చూడకూడదు !.... మీ అందం తరిగినప్పుడు మగవాళ్ళ మమత దూరం కాకుండా మొదటి నుంచీ జాగ్రత్తపడాలి!... ఒకప్పటి నీ నిర్లక్ష్యం - ఇప్పటి నా మనసులోని తహతహల్ని అంతరింపజేసింది !.... నీపై మోజు తగ్గి పోయింది. మక్కువ మచ్చుకయినా కనిపించటం లేదు - అభిమా

నించటానికి ప్రయత్నిస్తా. నువ్వు దాని గురించి ఎక్కువగా ఆలోచించి, నన్ను విసిగించకు !...." కన్నీటిపొరలు అడ్డురాగా - మసగ్గా కనిపించే శంకర్‌ను చూస్తూ - కుప్పలా కూలి పోయింది - జయ !


## లేడీస్ ఫస్ట్



అన్నట్లు స్త్రీలకు కావలసిన అన్ని రకముల అధునాతన వస్త్రములు మాత్రమే లభించేవి.

కాని యిప్పుడు పురుషులకు కూడా అలాటి అవకాశము కల్పించాము.

అందానికి, మన్నికకు పేరుగాంచిన గ్వాలియర్, హార్వే, డి. సి. యం., యల్. డి., రేమాండ్సు మిల్లుల టెరిఫుల్, టెరిన్, టెరికాట్ సూటింగ్సు, షర్టింగ్సు లభించును.

స్ట్రెచ్‌లాన్ సూటింగ్సు సరిక్రొత్త రకములు వచ్చియున్నవి.

femina

ఫోన్ నెం. 61655

ఫెమినా

జె. డి. హాస్పిటల్ రోడ్,

గవర్నరుపేట,

విజయవాడ-2.